వైఎస్సార్ సీపీకి గడపగడపలో విశేష స్పందన

జంగారెడ్డిగూడెంలో ఎమ్మెల్యే అభ్యర్థి విజయరాజు విస్తృత ప్రచారం

జంగారెడ్డిగూడెం: వైఎస్సార్‌సీపీ గడపగడపకు ఎన్నికల ప్రచారానికి విశేష స్పందన లభిస్తోంది. ప్రజలు అడుగడుగునా నీరాజనాలు పలుకుతుండటంతో పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం తాండవిస్తోంది. శుక్రవారం జంగారెడ్డిగూడెం పట్టణంలోని 3, 4, 5 వార్డుల్లో వైఎస్సార్ సీపీ చింతలపూడి నియోజకవర్గ అభ్యర్థితో కలిసి పార్టీ పట్టణ శ్రేణులు ప్రచారం చేశారు. ఈ సందర్భంగా అభ్యర్థి కంభం విజయరాజు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సీఎంగా జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి బలపరిస్తేనే మరో ఐదేళ్లు సంక్షేమం, అభివృద్ధి కొనసాగుతుందని చెప్పారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎంపీగా కారుమూరి సునీల్‌కుమార్‌ను, ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని కోరారు. మున్సిపల్ చైర్‌పర్సన్ బత్తిన లక్ష్మి మాట్లాడుతూ అభివృద్ధి నిరంతరాయంగా కొనసాగాలంటే సీఎంగా జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమే ఉండాలన్నారు. అభ్యర్థులు కారుమూరి సునీల్, కంభం విజయరాజులను అఖండ మెజార్టీతో గెలిపించాలన్నారు. పోలవరం నియోజకవర్గ పరిశీలకులు జెట్టి గురునాథరావు మాట్లాడుతూ వై నాట్ 175 అనే మాటను నిజం చేసేలా ప్రజలు ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి మరోసారి సీఎంగా జగన్‌ను గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. తొలుత జంగారెడ్డిగూడెం గ్రామ దేవత గంగానమ్మను విజయరాజు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు చిటికెల అచ్యుతరామయ్య, కౌన్సిలర్ మేక రమాదేవి సుబ్రహ్మణ్యం, సచివాలయం కన్వీనర్లు పెసరగంటి త్రిమూర్తులు, చిప్పాడ వెంకన్న, పంది సరస్వతి, ఏలూరు జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షుడు పోల్నాటి బాబ్జి, సీనియర్ నాయకులు మండవల్లి సోంబాబు, మేడవరపు విద్యాసాగర్, రాష్ట్ర మహిళా సెక్రెటరీ కాసర తులసిరెడ్డి, షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ అక్బర్, బత్తిన చిన్న, నాయకులు ముప్పిడి శీను, ముప్పిడి వీరాంజనేయులు, గెద్దాడ శీను, కేమిశెట్టి మల్లిబాబు, ఏలూరు ఫణికుమార్, ఓరుగంటి నాగేంద్ర, పీపీఎన్ చంద్రరావు, మానవతా మూర్తి, కనుమూరి లావణ్య, నేకూరి కిషోర్, ఎల్‌వీఆర్, తడికమల్ల మురళి, షేక్ జిలాని, అడపాల రాంబాబు, బావన ఋషి, నున్న లక్ష్మీనారాయణ, గురజాల పార్థసారథి, నేట్రు గణేష్, దోరేపల్లి విజయ్, వీరవల్లి సోమేశ్వరరావు, కంచర్ల విష్ణు, కె.ప్రకాష్, గగ్గల కిరణ్, పళ్ల వెంకటరమణ, పిండి రాము, బిట్రాల హనుమంతరావు, అశోక్, కత్తి వసంత్, డి.రాజేష్, దోనేపూడి రమణ, కాసర శేషారెడ్డి, కాసర సోమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


చింతలపూడి : ప్రగడవరంలో పార్టీ నాయకులతో అభ్యర్థి విజయరాజు


కొయ్యలగూడెం : దళితవాడలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే బాలరాజు

రాష్ట్రాన్ని అభివృద్ధి చేసే సత్తా జగన్‌కే ఉంది

చింతలపూడి : రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే సత్తా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మాత్రమే ఉందని వైఎస్సార్ సీపీ అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి కంభం విజయరాజు అన్నారు. చింతలపూడి మండలం ప్రగడవరం గ్రామంలో శుక్రవారం ఆయన కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ ఐదేళ్లలో నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలని కోరారు. చింతలపూడి ఎత్తిపోతల పథకం పూర్తికి ప్రాధాన్యత ఇస్తానని, ఎంపీ సహకారంతో పామాయిల్ రైతుల సమస్యలు పరిష్కరిస్తానని విజయరాజు హామీ ఇచ్చారు. చింతలపూడిని అధిక మెజార్టీతో గెలిపించి సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి కానుక ఇవ్వాలని కోరారు. పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి సీహెచ్ జ్ఞానారెడ్డి మాట్లాడుతూ జగన్ హయాంలో సంక్షేమ పథకాలు నేరుగా లబ్ధిదారుల ఖాతాలకే జమైన విషయాన్ని ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. పొరపాటున టీడీపీ అధికారంలోకి వస్తే పథకాల కోసం లబ్ధిదారులకు ఇబ్బందులు తప్పవని హెచ్చరించారు. ఎంపీ కోటగిరి శ్రీధర్‌బాబు సోదరి పొన్నాల అనిత మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బస్సుయాత్రకు వస్తోన్న ప్రజాదరణ చూస్తుంటే రాష్ట్రంలో మళ్లీ ఫ్యాను తుఫాను ఖాయమన్నారు. విజయరాజు, సునీల్ కుమార్ యాదవ్‌లను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ అలవాల బాబు, ఎంపీటీసీ విద్యాసాగర్, చండి ప్రియ, గోలి రామకృష్ణారెడ్డి పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ శ్రేణుల నూతనోత్సాహం

కొయ్యలగూడెం: వైఎస్సార్ సీపీ శ్రేణుల నూతనోత్సాహం చూస్తుంటే 'వై నాట్ 175' సాధించి తీరుతామని ఎమ్మెల్యే తెల్లం బాలరాజు ధీమా వ్యక్తం చేశారు. కొయ్యలగూడెంలో శుక్రవారం పలు గ్రామాల్లో ఆయన పార్టీ నాయకులతో కలిసి విస్తృతంగా పర్యటించారు. ఏ వీధికి వెళ్లినా, ఏ గడప తొక్కినా ప్రజల నుంచి విశేష స్పందన వస్తోందని, మహానేత వైఎస్ పాలనలో చూసిన ప్రజల ఆనందం, సంతోషం, మళ్లీ యువనేత జగన్ పాలనలోనే కనబడిందని బాలరాజు అన్నారు. ఎంపీగా కారుమూరి సునీల్, ఎమ్మెల్యేగా తన సతీమణి రాజ్యలక్ష్మిలను ఫ్యాను గుర్తుపై ఓట్లేసి గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. కొయ్యలగూడెం, బయ్యన్నగూడెం, సీతంపేట, పొంగుటూరు, పంచాయతీల పరిధిలోని శ్రేణులతో సమావేశం నిర్వహించారు. సంక్షేమ పాలనకు ఆంధ్రప్రదేశ్ వేదికగా నిలిచిందని బాలరాజు అన్నారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పోతన తాతారావు, మండల కన్వీనర్ గొడ్డటి నాగేశ్వరరావు, మేకల అన్నవరం, తాడిగడప రామకృష్ణ, నూకల రాము, సంకు కొండ, తోట జయబాబు, మారిశెట్టి శ్రీను, చిటికెన నాగార్జున, కడిమి సూరిబాబు, కొనకళ్ల రాము పాల్గొన్నారు.


జంగారెడ్డిగూడెం : ప్రచారం చేస్తున్న అభ్యర్థి విజయరాజు, గురునాథరావు, లక్ష్మి


జంగారెడ్డిగూడెం : పట్టణంలో ఓ దుకాణం వద్ద ఓట్లు అభ్యర్థిస్తున్న నాయకులు


జంగారెడ్డిగూడెం : చేతి వృత్తిదారులతో మాట్లాడుతున్న నాయకులు

క్లుప్తంగా

ముత్యాలమ్మ ఆలయంలో హోమ పూజలు


ముత్యాలమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చిన మహిళలు

జంగారెడ్డిగూడెం: ముత్యాలమ్మవారి చతుర్థ వార్షికోత్సవ మహోత్సవంలో భాగంగా ఆఖరిరోజు దుర్గాసూక్త, అర్గాలా స్తోత్ర పూర్వక చండీ మూల మంత్ర హోమము, మహా పూర్ణాహుతి నిర్వహించారు. శుక్రవారం కావడంతో అమ్మవారిని విశేషంగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయంలో విశేష అభిషేకాది కార్యక్రమాలను ఆలయ నిర్మాణకర్త మురళీకృష్ణ పద్మ కుమారి దంపతుల ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన ఆచార్యులు మిర్తిపాటి విశ్వనాథ శ్రీనివాస్ శర్మ నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పూజల్లో పాల్గొన్నారు.

భద్రాద్రికి భక్తుల పాదయాత్ర


భద్రాచలానికి వెళ్తున్న భక్తులు

కొయ్యలగూడెం: ప్రముఖ పుణ్యక్షేత్రం భద్రాచలానికి పొంగుటూరు గ్రామానికి చెందిన 55 మంది భక్తులు తోట శ్రీనివాస్ ఆధ్వర్యంలో పాదయాత్రంగా శుక్రవారం తరలివెళ్లారు. ఈనెల 17 తేదీ శ్రీరామనవమి సందర్భంగా 16వ తేదీ నాటికే తామంతా భద్రాద్రికి చేరుకుంటామన్నారు. ఇప్పటి వరకు 11 సార్లు పాదయాత్ర నిర్వహించామని తెలిపారు.

కనకదుర్గమ్మకు వెండి కవచం సమర్పణ


కనకదుర్గమ్మవారికి వెండి కవచం సమర్పించుకుంటున్న భక్తులు

బుట్టాయగూడెం: మండలంలోని రెడ్డిగణపవరంలో కొలువై ఉన్న కనకదుర్గమ్మవారికి గ్రామానికి చెందిన పెనుమస్త వెంకట రామరాజు, కీర్తి దంపతులు, నడిపల్లి నారాయణరావు, లక్ష్మి దంపతులు శుక్రవారం 1.6 కేజీల వెండి కవచాన్ని సమర్పించుకున్నారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త భౌమరాజు ధనుంజయరాజు, తదితరులు పాల్గొన్నారు.

భారీ అన్న సమారాధన


అన్నప్రసాదం స్వీకరిస్తున్న భక్తులు

జంగారెడ్డిగూడెం: నూకాలమ్మవారి 60వ ఉగాది వార్షిక జాతర మహోత్సవాల్లో భాగంగా శుక్రవారం భారీ అన్నసమారాధన నిర్వహించారు. తొలుత ఆలయంలో అమ్మవారికి నిత్య పూజా కైంకర్యాలు నిర్వహించారు. సుమారు 10 వేల మందికి అన్నప్రసాద వితరణ చేశామని, దీనికి గొట్టుముక్కల వంశీకుమార్ రాజు రూ.25,116, వాగ్వాల పుల్లారావు, కూరగాయలు వర్తక సంఘం సభ్యులు కూరగాయలు, నొడు నూకరాజు, భక్తులు విరాళాలు అందజేశారని ఆలయ చైర్మన్ రాజాన తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ, నూకాంబిక సేవా బృందం, ఉత్సవ కమిటీ, అభివృద్ధి కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

రక్త నమూనాల సేకరణ


యర్రంపల్లిలో జ్వరాలపై సిబ్బంది ర్యాలీ

చింతలపూడి: మండలంలోని యర్రంపల్లి గ్రామంలో శుక్రవారం జ్వరాలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. గ్రామంలో సబ్ యూనిట్ మలేరియ అధికారి ఆధ్వర్యంలో నాలుగు వైద్య బృందాలు ఇంటింటికీ వెళ్లి రక్త నమూనాలు సేకరించారు. ఆర్‌డీటీ, ఎస్ఎస్–1 టెస్టులు నిర్వహించారు. ఇంటి పరిసరాల్లో నీటి నమూనాలను పరిశీలించి సేకరించిన నీటి నమూనాలను ఏలూరు ప్రయోగశాలకు పంపించారు. కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పీ వనజ, ఎంపీహెచ్‌ఈఓలు, సబ్ యూనిట్ ఎంపీహెచ్ ఏకే శ్రీనివాసరావు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

టి.నరసాపురం: రాజుపోతేపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో ఎస్ఎస్ హెడ్‌క్వార్టర్ ఫీడర్, ఏజీఎల్ ఫీడర్‌కు ఆర్‌డీఎస్ఎస్ పనులు నిర్వహిస్తున్నట్టు ఏపీఈపీడీసీఎల్ ఈఈ పి.రాధాకృష్ణ తెలిపారు. దీంతో శనివారం ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఆయా ఫీడర్ల పరిధిలోని గ్రామాలకు విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

టి.నరసాపురం: మనస్థాపంతో పురుగుమందు తాగి ఒక వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నట్టు ఏఎస్సై జయకుమార్ తెలిపారు. టి.నరసాపురం మండలం మక్కినవారిగూడెంకు చెందిన తడికమల్ల చందు కూలిపని చేసుకుని జీవిస్తున్నాడన్నారు. చెడు వ్యసనాలకు బానిసైన చందును తండ్రి వెంకటేష్ మందలించడంతో మనస్థాపానికి గురై ఈ నెల 5న మక్కినవారిగూడెం గ్రామ శివారులో కలుపు మందు సేవించాడు. వెంటనే కుటుంబసభ్యులు చందును చింతలపూడి ప్రభుత్వాసుపత్రికి, అక్కడి నుంచి విజయవాడ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి ఈ నెల 11వ తేదీ రాత్రి చనిపోయాడని, ఆసుపత్రి నుంచి సమాచారం, కుటుంబసభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఏఎస్సై తెలిపారు.

ప్రభుత్వ కళాశాలల విద్యార్థుల ప్రతిభ

జంగారెడ్డిగూడెం: ఇంటర్ ఫలితాల్లో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 60 శాతం మంది ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపాల్ బి.వెంకటేశ్వరరావు శుక్రవారం తెలిపారు. మొదటి సంవత్సరం బైపీసీలో ఆర్ ఇందుశ్రీ 419/440, హెచ్‌ఈసీలో 396/500, సీఈసీలో 394/500, ద్వితీయ సంవత్సరం బైపీసీలో ఎస్‌కే రేష్మ 882/1000, కె.సాయి భార్గవి 853/1000, వి.ప్రత్యూష 840/1000 మార్కులు సాధించారని వివరించారు.

బైపీసీలో లావణ్య ప్రతిభ

చింతలపూడి : స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజీ విద్యార్థి మండలంలోని కొమ్ముగూడెంకు చెందిన గుమ్మళ్ల లావణ్య బైపీసీ గ్రూప్ లో 1000 మార్కులకు 903 మార్కులు సాధించిందని ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు తెలిపారు. ఆమెను అధ్యాపకులు, గ్రామస్తులు అభినందించారు.

నూరుశాతం ఉత్తీర్ణత

కామవరపుకోట: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హై స్కూల్ ప్లస్ విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించినట్టు హెచ్‌ఎం ఎం.రామసుందరి తెలిపారు. విద్యార్థులను ఎంఈఓలు డి.సుబ్బారావు, చిన్నం ప్రశాంత్ కుమార్, విద్య కమిటీ చైర్మన్ పండు జగదీష్ అభినందించారు. శ్రీ వేంకటేశ్వర జూనియర్ కళాశాల మొదటి సంవత్సరం 48 శాతం, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 53 శాతం ఉత్తీర్ణత సాధించినట్టు ప్రిన్సిపాల్ సంపత్ కుమార్ తెలిపారు.

119 మంది ఉత్తీర్ణత

బుట్టాయగూడెం: ఇంటర్ మొదటి సంవత్సర పరీక్షల్లో 218 మందికి 119 మంది ఉత్తీర్ణత సాధించారని స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ గురుజు భక్తహనుమాన్ తెలిపారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 195 మందికి 124 మంది ఉత్తీర్ణత సాధించారని చెప్పారు.

కేజీబీవీలో నూరుశాతం ఉత్తీర్ణత

కుక్కునూరు: ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాల్లో స్థానిక కస్తూరిబా గాంధీ కాలేజీ (కేజీబీవీ) విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపాల్ పి.సుశీల తెలిపారు. బైపీసీ గ్రూపులో కె.వర్ష 904, పూజిత 897 మార్కులు సాధించారని చెప్పారు. కుక్కునూరు మండలంలోని కళాశాలల్లో ప్రథమ సంవత్సరం విద్యార్థులు 82 మందికి 65 మంది, ద్వితీయ సంవత్సరంలో 63 మందికి 39 మంది ఉత్తీర్ణత సాధించారని జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ కె.శ్రీనివాసరావు తెలిపారు.

వలంటీర్లపై చంద్రబాబుది కపట ప్రేమ

బుట్టాయగూడెం: ఎన్నికల సమయంలో చంద్రబాబునాయుడు వలంటీర్లపై కపట ప్రేమ చూపిస్తున్నారని ఎమ్మెల్యే అభ్యర్థి తెల్లం రాజ్యలక్ష్మి అన్నారు. శుక్రవారం ఆమె జీలుగుమిల్లి మండలం రామచంద్రాపురం, రెడ్డిగూడెం,దిబ్బగూడెం, అంకన్నగూడెం, తల్లవరం ఆర్ అండ్ ఆర్ కాలనీ, పూచికపాడు, రాచన్నగూడెం, తాటిరామన్నగూడెం, గోపాలపురం, లంకాలపల్లి, జిల్లెళ్లగూడెం సచివాలయాల పరిధిలోని గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె విలేకర్లతో మాట్లాడారు. వలంటీర్ వ్యవస్థను తీసుకువచ్చి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దేశానికే ఆదర్శంగా నిలిపారని అన్నారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లు వలంటీర్ సేవలను విమర్శిస్తూ వారిని మానసిక వేదనకు గురి చేసేవారని విమర్శించారు. చంద్రబాబు మాటలను ప్రజలు నమ్మొద్దని ఆమె అన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ చంద్రా ప్రసాద్, జెడ్పీటీసీ మల్లం వసంతరావు, ఎంపీపీ కోర్సా పోచమ్మ, మడివి రాముడు, వనమా రామకృష్ణ, సర్పంచ్ సున్నం వరలక్ష్మి, పైదా వెంకటేశ్వరరావు, చిట్టిబొమ్మ శ్రీనివాసరావు, బుట్టాయగూడెం మండల నాయకులు అల్లూరి రత్నాజీరావు, ఆరేటి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ వెంటే బీసీలు

ఏలూరు (టూటౌన్): రాష్ట్రంలోని బీసీ లంతా వైఎస్సార్ సీపీకే మద్దతు తెలుపుతున్నారని పార్టీ బీసీ సెల్ నగర అధ్యక్షుడు లక్కోజు రాజగోపాలాచారి అన్నారు. స్థానిక గవర కమ్యూనిటీ పెద్దలను శుక్రవారం ఆయన కలిసి వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీని బలపర్చాలంటూ అభ్యర్థించారు. ఈ సందర్భంగా రాజగోపాలాచారి మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేనివిధంగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం బీసీలకు అన్నింటా అధిక ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన బీసీలు అభివృద్ధి చెందాలంటే బీసీలను హక్కున చేర్చుకునే వారికే మన మద్దతు ఇవ్వాలని కోరారు. రాబోయే ఎన్నికల్లో ఏలూరు పార్లమెంట్ అభ్యర్థి కారుమూరి సునీల్ కుమార్, అసెంబ్లీ అభ్యర్థి ఆళ్ల నానిలకు గవర కమ్యూనిటీ అంతా సంపూర్ణ మద్దతు ఇవ్వాలని గవర కమ్యూనిటీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బొడ్డేటి సుబ్బారావు, పెదకంశెట్టి వెంకటేశ్వరరావులను అభ్యర్థించారు.

గ్రామాల్లో వలంటీర్ల రాజీనామా


లింగపాలెం : సెక్రటరీకి రాజీనామా పత్రాలను అందజేసిన వలంటీర్లు


టి.నరసాపురం : రాజీనామా పత్రాలను ఈవోపీఆర్‌డీకి అందజేస్తున్న వలంటీర్లు

లింగపాలెం: లింగపాలెం మండలం వేములపల్లి గ్రామానికి చెందిన ఆరుగురు వలంటీర్లు శుక్రవారం రాజీనామా చేశారు. వలంటీర్లు నత్త ఉదయ్, ఎం మమత, సీహెచ్ సోమరాజు, బి.కిషోర్, కె.పద్మ, టి.విజయ్‌లు తమ రాజీనామ పత్రాలను సెక్రటరీ హవీల రాణికి అందజేశారు. తమ సేవలకు నిలిపివేస్తూ తీసుకున్న చర్యలపై తమను ఎంతో బాధించిందన్నారు. తమ సేవలు నిలిచిపోవడానికి ముఖ్యకారకులు చంద్రబాబు, పవన్ కల్యాణ్‌లని వలంటీర్లు ఆవేదన వ్యక్తం చేశారు.

బందంచర్లలో..

టి.నరసాపురం: బందంచర్ల గ్రామానికి చెందిన తొమ్మిది మంది వలంటీర్లు శుక్రవారం రాజీనామా చేశారు. రాజీనామా పత్రాలను ఎంపీడీఓ కార్యాలయంలో ఈవోపీఆర్‌డీకి అందజేశారు. గౌరవ వేతనంతో సమాజ శ్రేయస్సుకోసం పనిచేస్తుంటే వలంటీర్లను టీడీపీ నాయకులు కించపరిచారని ఆరోపించారు. నిస్వార్థంగా, నిష్పక్షపాతంగా పనిచేస్తున్నా వేధింపులకు గురిచేయడం సరైన విధానం కాదని వలంటీర్లు ఆవేదన వ్యక్తం చేశారు.

సీ విజిల్ యాప్‌తో ప్రలోభాలకు చెక్

ద్వారకాతిరుమల: సీ విజిల్ యాప్‌తో ఎన్నికల ప్రలోభాలకు పూర్తిస్థాయిలో చెక్ పెట్టవచ్చని కీర్తనా కల్చరల్ సొసైటీ కళాకారుడు ప్రశాంత్‌కుమార్ అన్నారు. మండలంలోని గుణ్ణంపల్లిలో ఉపాధి కూలీలకు శుక్రవారం ఆయన సీ విజిల్ యాప్‌పై అవగాహన కల్పించారు. యాప్‌ను స్మార్ట్ ఫోన్‌లో డౌన్‌లోడ్ చేసుకోవడం, వినియోగం తదితర అంశాలను వివరించారు. ఏ ప్రాంతంలో అయినా ఓటర్లను ఆకర్షించే విధంగా డబ్బులు, మద్యం, బహుమతులు పంచుతున్నా, ఓటర్లను ప్రలోభ పెట్టేలా జరిగే కార్యకలాపాలను ఫొటో, వీడియో తీసి యాప్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు. అలా చేసిన 100 నిమిషాల్లోపు సంబంధిత అధికారులు ఎన్నికల నియమ నిబంధనల ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటారని చెప్పారు. ఫిర్యాదు చేసిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతారన్నారు. ఏలూరు జిల్లాలో ఓటింగ్ శాతం పెరిగి, ఎథికల్ ఓటింగ్ జరగాలన్నదే జిల్లా కలెక్టర్ ముఖ్య ఉద్దేశమని చెప్పారు. కార్యక్రమంలో ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ వసంతాటి శ్రీనివాస్ తదితరులున్నారు.


గుణ్ణంపల్లిలో సీ విజిల్ యాప్‌పై అవగాహన కల్పిస్తున్న కళాకారుడు ప్రశాంత్‌కుమార్

ఉపాధి నిధులు విడుదల చేయాలి

ఏలూరు రూరల్ : దేశంలో ఉపాధి హామీ పథకం కూలీల వేతనాలకు రెండున్నర లక్షల కోట్ల రూపాయలు అవసరమైతే, కేంద్ర ప్రభుత్వం రూ.63 వేలు మాత్రమే కేటాయించి చేతులు దులుపుకుందని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ, కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎ.రవి ఆరోపించారు. శుక్రవారం ఏలూరు రూరల్ మండలం పాలగూడెంలో ఉపాధి కూలీల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పని ప్రదేశంలో కూలీలకు ఓఆర్ఎస్, మజ్జిగ పంపిణీ చేయాలని, నీడ కోసం టెంట్లు వేయాలని, పనిముట్లు అందించాలని కోరారు. సీఐటీయూ నాయకులు పల్లం కిషోర్ తదితరులు ఉన్నారు.

విశ్వేశ్వరయ్య భావితరాలకు మార్గదర్శి


కొయ్యలగూడెం పీడబ్ల్యూడీ కార్యాలయంలో విశ్వేశ్వరయ్యకు నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే బాలరాజు

కొయ్యలగూడెం: భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య భావితరాల ఇంజినీర్లకు మార్గదర్శిగా నిలిచారని ఎమ్మెల్యే తెల్లం బాలరాజు అన్నారు. శుక్రవారం విశ్వేశ్వరయ్య 62వ వర్ధంతి కార్యక్రమం పీడబ్ల్యూడీ కార్యాలయంలో రైతు నాయకుడు మద్దిబోయిన శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న బాలరాజు మాట్లాడుతూ భారతదేశంలో పాటు బంగ్లాదేశ్, పాకిస్తాన్ దేశాల్లో సాగునీటి ప్రాజెక్టుల అభివృద్ధి చేసిన ఘనత విశ్వేశ్వరయ్యకు దక్కిందన్నారు. ఈ సందర్భంగా సర్ ఆర్థర్ కాటన్, కానూరి లక్ష్మీనారాయణ, అంబేడ్కర్ విగ్రహాలకు బాలరాజు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సొసైటీ అధ్యక్షుడు మంతెన సోమరాజు, వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి విష్ణు, సర్పంచ్ పసుపులేటి రాంబాబు, ఎంపీటీసీలు గంటా శ్రీను, తేలే శ్రీను, ఘంటశాల సాయి, ఊసల రాజేష్, పూలపల్లి రవి తదితరులు పాల్గొన్నారు.

యువతిపై దాడిచేసిన వ్యక్తిపై కేసు

జంగారెడ్డిగూడెం: యువతి పట్ల అసభ్యకరంగా వ్యవహరించడంతో పాటు దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్టు పోలీస్ స్టేషన్ రైటర్ శ్రీనివాసరెడ్డి తెలిపారు. జంగారెడ్డిగూడెం మండలం వేగవరం గ్రామానికి చెందిన యువతి డిగ్రీ ద్వితీ య సంవత్సరం చదువుతూ.. జంగారెడ్డిగూడెంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో పార్ట్‌టైమ్ ఉద్యోగం చేస్తుందన్నారు. ఈ నెల 11వ తేదీ రాత్రి విధులకు హాజరయ్యేందుకు వెళుతున్న సమయంలో గ్రామానికి చెందిన తూంపాటి సతీష్ అనే వ్యక్తి యువతితో అసభ్యకరంగా ప్రవర్తించాడని, యువతి అతన్ని వారించి, విధులు నిమిత్తం జంగారెడ్డిగూడెం వచ్చి ందని తెలిపారు. ఆసుపత్రిలో విధులు ముగించుకు ని ఇంటికి వెళుతున్న సమయంలో తనకు ఎదురు చెప్పిందనే కోపంతో యువతిపై సతీష్ దాడి చేశాడని చెప్పారు. దాడిలో గాయపడిన యువతిని జంగారెడ్డిగూడెం ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. యువతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు సతీష్‌పై కేసు నమోదు చేశామని శ్రీనివాసరెడ్డి తెలిపారు.

వ్యక్తికి గాయాలు

రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న ఘటనలో వ్యక్తికి గాయాలయ్యాయి. ఎస్సై జ్యోతిబాస్ తెలిపిన వివరాల ప్రకారం.. టి.నరసాపురం మండలం అప్పలరాజుగూడెం గ్రామానికి చెందిన కండెల్లి రవికాంత్ మక్కినవారిగూడెం కోఆపరేటివ్ సొసైటీలో క్లర్క్‌గా పనిచేస్తున్నాడు. ఈ నెల 10న రవికాంత్ ద్విచక్ర వాహనంపై మక్కినవారిగూడెం వెళుతుండగా, జంగారెడ్డిగూడెం మండలం ఎ.పోలవరం బస్టాండ్ సమీపంలో ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనం ఢీకొట్టింది. గాయపడిన రవికాంత్‌ను స్థానికులు జంగారెడ్డిగూడెంలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. బాధితుడు రవికాంత్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్సై తెలిపారు.